
# దేవుడు

— సలీం



బస్ బయల్దేరి పట్టుమని పది నిమిషాలైనా కాక ముందే మంత్రించినట్టు ఆగిపోయింది గుడి దగ్గర. మావూరి పొలిమేరల్లో వున్న ఆ గుళ్ళోని దేవుని మహిమల గురించి కథలు కథలుగా చెప్తుకుంటూరు. ఊళ్ళోకి వచ్చే ప్రతి బస్సు, వూరి నుంచి వెళ్ళే ప్రతి బస్సు గుడి దగ్గర ఆగడం బయల్దేరడం ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తున్నదే.

డ్రైవరూ, కండక్టరూ, బస్‌లోని సగానికి పైగా ప్రయాణీకులు దిగి గుళ్ళోకి వెళ్ళారు. బస్‌లోనే వుండిపోయిన మంది మంది చెప్పులు తీసేసి, అక్కడి నుంచే చేతులు జోడించి మరలా చెప్పులు తొడుక్కుంటున్నారు.

నాకు నవ్వొచ్చింది. ఎంతటి మూర్ఖత్వం! కంటికి కనిపించని, చెవులకు వినిపించని ఈ దేవుడంటే ఎందుకో వీళ్ళకింత వెర్రి నమ్మకం! ఊహ తెలిసినవటి నుంచీ నేనెప్పుడూ దేవుణ్ణి తల్చుకోలేదు. ఒక్కసారైనా కనిపిస్తే కదా నమ్మడానికి! అయినా నేను గుండ్రాయిలా ఆరోగ్యంగా, మధుపాయిలా సంతోషంగా వున్నాను.

బస్ బయల్దేరడం ఆలస్యమయ్యేకొద్దీ చిరాకేసింది. టైం చూసుకున్నాను. ఆరూ నలభై అయింది. అంటే దాదాపు అరగంట ఈ గుడి దగ్గర; ఆపేసి.. నా చిరాకు కోపంలోకి మారే వ్యవధిలో అదృష్టవశాత్తూ బస్ బయల్దేరింది.

మా ఒక్కగానొక్క కూతురు చిట్టి గుర్తుకొచ్చింది. దానికి పెళ్ళై ఇద్దరు పిల్లలు పుట్టినా అది మాకు ఇష్టటికే చిట్టినే. నాకు చిట్టి అంటే ప్రాణం. దాని ఇద్దరు కూతుర్లంటే మరీ ప్రాణం. వాళ్ళను చూద్దామనే ఈ ప్రయాణం పెట్టుకున్నాను. మా అమ్మాయి వాళ్ళ వూరికి నాలుగ్గంటల ప్రయాణం. అక్కడ బస్ దిగి దాదాపు ఆరేడు కిలోమీటర్లు మట్టిరోడ్డెంట నడవాలి. అందుకే ఉదయం ఆరు గంటల బస్‌కే బయల్దేరాను ఎండ నడినెత్తికొచ్చే లోపలే వూరు చేరుకోవచ్చని..

ఒక్క కుదుపుతో బస్ ఆగిపోయింది. ముందుకు తూలి ఆలోచనల్లోంచి వెనక్కి వచ్చాను.

ఇక్కడ కూడా ఏదైనా గుడి కొత్తగా వెలిసిందేమోనని అనుమానం వచ్చి కిటికీలోంచి అటూ ఇటూ చూశాను. అలాంటి ఛాయలేవీ కన్పించలేదు.

డ్రైవరూ, కండక్టరూ బస్సు దిగి ఏదో పరీక్షిస్తున్నారు బస్‌కి రిపేరు వచ్చిందట. దాదాపు మువ్పావు దూరం వచ్చేశాక బస్ ఆగిపోవడం వినుగ్గా గలవించింది. ఇంకో గంట ప్రయాణం చేసి వుంటే నేను వెళ్ళాల్సిన మట్టిరోడ్డు దగ్గర దిగిపోయి వుండేవాడిని.

టైమ్ చూసుకున్నాను. సరిగ్గా పది గంటలు. అరగంటలో అయిపోతుందన్న రిపేరుకు రెండు గంటలు పట్టింది. బస్ మట్టిరోడ్డు దగ్గర నన్నొక్కణ్ణే దింపేసి ముందుకెళ్ళిపోయింది. అప్పుడు సమయం పన్నెండున్నర.

రోహిణీ కార్తె ఎండ మట్టిని రెల్లుగడ్డిలా మండిస్తోంది. వేడిగాలి.. శరీరాన్ని నిలువునా రోస్ట్ చేస్తూ.. విన్న వలభై నాలుగు డిగ్రీల సెల్సియస్ వున్న

ఎండ ఇవాళ నలభై అయిదో, నలభై ఆరో వున్నట్టనిపిస్తోంది. చేతి సంచిలో ఒక జత బట్టలతో పాటు పెట్టు కున్న తువ్వాలు తీసి, చెవుల చుట్టూ వచ్చేట్టు తలకు బిగించి కట్టి ఇక కాళ్ళకు పని చెప్పాను. సన్నగా ఆకలి మొదలైంది. ఎండ చాలా తీవ్రంగా వుంది. కొద్దిసేపు నీడలో ఆగి సేద తీర్చుకుందామంటే చుట్టుపక్కల ఒక్క చెట్టు కూడా కన్పించలేదు. కనుచూపు మేర నిర్మానుష్యం నిర్దరిత వర్ణం. ఎర్రమట్టి రోడ్డు.. వేడి తాకిడికి వేగి ఎర్రగా మారిన కోమలి శరీరంలా వుందా రోడ్డు. తలఎత్తి దూరంగా చూస్తే సముద్రంలో అలల్లా.. ఎండ తరగలు తరగలుగా కనిస్తోంది. ఎండ మావులంటారు కాబోలు. మొదట బాగా చమట పట్టి ఇప్పుడు ఆవిరై పోయింది. శరీరంలో ఒక్క చుక్క నీరు కూడా లేకుండా పొదారిపోయిన భావన.


ఆకలి అదృశ్యమై.. దాహం వేస్తోంది. విపరీతమైన దాహం. నడక వేగం పెంచాను. అలా రెండు కిలోమీటర్ల నడక పూర్తిచేశాను. ఇంకొక కిలో మీటరు నడిస్తే ఒక పల్లె వస్తుంది. అక్కడ కాసిని మంచి నీళ్ళు తాగి కొద్దిసేపు సేదతీరితే కొంత ఓపిక వస్తుంది.

ఇంకొంత దూరం నడిస్తే నీరు దొరుకుతుందన్న ఆశ కొత్త ఉత్సా హాన్ని నింపింది. నడకలో వేగం పెరిగింది. వళ్ళంతా కొలిమిలో పెట్టినట్టు.. సెగలు.. చెప్పులున్నా కాళ్ళు కాల్తున్నాయి. భ్రమేమో! లేదా ఎర్రమట్టి పాదాల్లోకి దూరడం వల్ల అలా అన్పిస్తుందేమో...

దాహం.. దహిస్తూ...

ఇంకెంత దూరం నడవాలో? అనంతం దాకా నడుస్తున్నట్టు.. కాళ్ళు కదలనంటున్నాయి. నాలుక ఉండలు చుట్టుకుని పోతోంది. ఇంతటి దాహం నాకెప్పుడూ వేసివుండలేదు. వయసు పైబడడం వల్ల ఈ శరీరం దాహార్తికి తట్టుకోలేకపోతోందా? ఏదీ దొరకదని భయం వేస్తుందో.. అదే కావా లని మనసు ఎలా బెదిరిస్తుందో...ఓ గుక్కెడు చల్లని నీళ్ళుదొరికితే ఎంత బావుణ్ణు.

చుట్టూ చూశాను. ఎడారిలా వుంది.




విశాలంగా విస్తరించుకున్న మృత ప్రాయమైన ఎడారి. ప్రాణకోటి సమస్తం అంతరించిపోయి నేనొక్కడినే కొనప్రా ణంతో ఈ ఎండతో పోరాడుతున్నట్టు.

బాబోయ్ ఇక నడవడం మావల్ల కాదంటున్నట్టు మొరాయిస్తున్నాయి కాళ్ళు. శోష వచ్చేటట్టు వుంది. స్పృహ తప్పేట్టుంది. అప్పుడు కన్పించాయి దూరంగా గుడిసెలు, పెంకుటిళ్ళు. పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్టూ ఇంది. నిస్సత్తువగా వున్న శరీరాన్ని బలవంతంగా లాక్కెళ్తున్నట్టు నడుస్తు న్నాను ఏవో శక్తులు నడిపిస్తే నడిచే వ్యక్తిలా.

మొదట కాసిని నీళ్ళు దొరికితే చాలు. ఓ గ్లాసుడు నీళ్ళు.. ఓ గుక్కెడు నీళ్ళు.. నీళ్ళు అమృతం లాంటి నీళ్ళు. . ప్రాణం లాంటి నీళ్ళు. ప్రాణం నిలబెట్టే నీళ్ళు..

ఓ పెంకుటింటి ముందుకెళ్ళి తలుపు తట్టాను. ఎవరో ఒకావిడ తలుపు తీసింది. బీడు పడిన భూమిని చూసి, కరుణించి వర్షించడానికి వచ్చిన మేఘంలా తోచిందా తల్లి.

"చాలా దాహంగా వుంది. ఒక్క గ్లాసు నీళ్ళివమ్మా!" అని అడిగాను.

"నీళ్ళా! నిప్పులా? చుక్క కూడా లేవు.. ఫో!" అని కసురుకుని తలుపేసుకుంది. ఛ! చూసీ చూడ గానే మనుషులపై ఒక అభిప్రాయం ఏర్పర్చుకోవడం ఎంత తప్పో! అయినా అవన్నీ ఆలోచించి జడ్జి చేసే శక్తి ఇప్పుడు నాకు లేదు. కావలసింది గ్లాసు మంచి నీళ్ళు! అంతే! ఆవిడ తిరస్కారానికి, కసురుకుదనానికి, నిర్ద యకు మనసు చివుక్కుమన్పించింది.




నేనేమైనా బిచ్చగాడిలా వున్నానా? నా బట్టలవైపొకసారి చూసుకున్నాను. ఎర్ర మట్టిగొట్టుకుపోయి.. సిగ్గనిపించింది. అవమానం అనిపించింది. నీళ్ళు లేకుండా చనిపోయినా ఫర్లేదు. ఇంకె వర్నీ అడక్కూడదనుకున్నాను.

క్షణమే! మరుక్షణం సర్వ శక్తుల్నీ కూడగట్టుకుని శాసిస్తూ.. దాహం కర్త వ్యాన్ని బోధపరుస్తూ హెచ్చరించింది.

మరో ఇంటికి వెళ్ళాను. తలుపులు తీసే వున్నాయి. మంచినీళ్ళు కావా లని అడిగాను. "బంగారం కావా ల్నంటే, పోన్లే పాపం మడిసికిబ్బందిగా వుందని ఇచ్చినా ఇవ్వొచ్చేమో కానీ ఈ వూళ్ళో గుక్కెడు మంచినీళ్ళు మాత్తరం ఇవ్వరు. అల్లాగని మనసు లేని కసాయి వాళ్ళనుకునేవు! నీల్లకంత కటకటగా వుంది. మేమే గొంతులు సుక్క నీళ్ళతో తడుపుకుని ప్రాణాలు పేనాలు కాపాడుకొత్తున్నాం!" అన్నాడో వ్యక్తి.

ప్రాణం వుసూరుమంది.

రెండు రోజులకొకసారి ఒకే ఒక్క బిందె నీళ్ళతో వంటగదిలోకి వెడుతూ "మంచి నీళ్ళను పొదుపుగా వాడండి.. ఇంకో రెండ్రోజుల వరకూ బండి రాదు. ఒక్కో ఇంటికి ఒక్కో బిందెడు నీళ్ళు దొరకడమే గగనంలా వుంది" అని ప్రతిసారీ హెచ్చరించే భార్య గుర్తుకొ చ్చింది. నీటికి ఇక్కట్టుగా వుందని తెలుసు కానీ పల్లెల్లో కూడా పరి స్థితి ఇంత ఘోరంగా వుంటుందని వూహించలేదు. అయిదారిళ్ళల్లో అడిగి లేదన్పించుకుని పెంకుటిళ్ళకు ఎడంగా విసిరేసినట్టున్న పూరిళ్ళవైపునకు వెళ్ళి అడిగాను.

ఓ పూరింట్లోంచి అరవై ఏళ్ళు పైబ డినావిడ బైటికొచ్చి "ఎర్రటి ఎండన పడివచ్చావు.. కాసింత కూచుని పోనా యనా!" అంది.

బ్రతుకుజీవుడా అనుకుంటూ లోప లికెళ్ళి కూచున్నాను.

"దాహం తట్టుకోలేకుండా వున్నా నమ్మా! గుక్కెడు మంచి నీళ్ళు దొరుకుతాయా?' అని అడిగాను.

"కావ్సిన జొన్నరొట్టె కావాల్నంటే పెడ్తాను. మంచి నీల్లు మాత్తరం ఇవ్వ లేను నాయినా" అంది.

హతాశుడినైన నన్ను చూసి " ఏమ నుకోకు నాయినా– వూరు వల్లకా



టిలా వుంది. ఉన్న ఒక్క చెరువూ ఎండిపోయి, పూడిపోయి శానా కాలమైంది. ఊళ్లోని అరవై గడపలకీ ఒక్క బోరింగైతే సాలని తీర్మానించారు. మా గుడిసెల దగ్గిర దండిగా నీల్లు పడ్తాయని ఇంజనీరు బాబు చెబుతున్నా ఇనకుండా "మాల మాదిగల ఇల్ల దగ్గర నిలబడి నీళ్ళు పట్టుకోవాలా?" అని ఎదురుతిరిగి వాల్ల ఇల్ల దగ్గిరే బోరింగు ఏయించుకున్నారు. అందులో ఇప్పుడు చుక్క నీల్లు కూడా రావట్లేదు".

'మరి మీరు నీళ్ళు ఎక్కడి నుంచి తెచ్చుకుంటారూ!"

'ఊరి పెద్దమనుసులందరూ కలిపి ఓ ఏర్పాటు చేశారు నాయినా! నాలుగు రోజులకోసారి ఎద్దులబండిలో రెండు తొట్ల నిండా నీల్లు తెప్పిస్తారు. ఒక్కో ఇంటికీ నాలుగు చెంబుల నీల్లు కూడా రావు. వాటితోనే సర్దుకోవాలి. ఈ మద్దెన ఐదు రోజులకోసారి నీల్లొస్తున్నాయి. ఉన్న కాసిన నీల్లు జాగర్తగా వాడుకోకపోతే బతకలేం! రేపు పొద్దు గుంకేటేలకి గానీ నీల్ల బండి రాదు. అందుకే ఈరోజు ఎవలింట్లోనూ నీల్లు దొరకవు నాయినా!" అంది.

"ఎండ తగ్గాక ఎల్దుగానిలే! కూకో!" అని అవ్వ పిలుస్తున్నా వినకుండా బైట పడ్డాను. నాకిప్పుడు నీళ్ళు కావాలి. ప్రాణాలు పోతున్నాయని తెల్పినా గుక్కెడు నీళ్ళివ్వరా! ఇంతటి రాక్షసత్వమా? కనీసం మానవత్వంతో జాలి పడి రెండు చుక్కల నీళ్ళు విదల్చరా? ఇంతటియస్వార్ధమా?

మరో ఇంటికెళ్ళి నిలబడ్డాను. అప్పుడే ఆ ఇంట్లో ఒకతను గ్లాసుతో నీళ్ళు తాగుతున్నాడు.

నాలో ఆశ.. అంబరాన్ని తాకుతోంది.

"నీళ్ళు లేవు!" అని నిర్దయగా వచ్చింది అతడి నోటి వెంట సమాధానం.

రెక్కలు తెగి నేలకు జారుతూ ఆశ...

అతని చేతిలో వున్న గ్లాసువైపు ఆర్తిగా చూశాను. గ్లాసు కొసన అంటుకుని ముత్యంలా మెరుస్తూ, మురిపిస్తూ బిందువు.. నా మూగ భాష అతనికి అర్థమైనట్టుంది..

"ఉన్న ఈ కాసిన నీళ్ళు నీకిచ్చేస్తే మేమూ, మా పిల్లలూ రేపు పొద్దు గుంకే వరకూ ఏమైపోవాలి? ఒకేళ రేపు కూడా నీళ్ళబండి రాకపోతే మాగతేంగాను?" అన్నాడతడు.

శరీరమే కాదు– మనసూ బలహీనపడ్తోంది. ఓవైపు గాయపడ్తున్న అభిమానం.. గుచ్చుకుంటున్న అవమానం.. మరోవైపు భయంకరమైన దాహం..

చుక్క నీళ్ళు దొరక్క చచ్చిపోతానేమోననిపిస్తోంది. నాలుక ఏదుస్తోంది.. నాహృదయమూ రోదిస్తోంది. ఎటొచ్చీ కళ్ళలోనే నీళ్ళు రావడం లేదు. శరీరంలోని తడంతా ఆవిరైనట్టుంది.

వీళ్ళు మనుషులు కాదు..మృగాలు.. స్వార్థం నిండిన నరరూప రాక్షసులు.. ఈ పల్లెలో అందరూ మనుషుల్ని పీక్కుతినే దయ్యాలూ.. భూతాలు..

కసితో ఓపిక తెచ్చుకుని నడుస్తున్నాను. మరో మూడు కిలో మీటర్లు నడిస్తే గమ్యం చేరతాను.

నా చిన్నప్పుడు మా వూరికి దక్షిణం వైపున్న చెరువులో ఈతకొట్టేవాణ్ణి. నీళ్ళలోకి దిగి కాళ్ళూ, చేతులూ ఆడిస్తుంటే ఎంత బావుండేదో! మొదట చల్లగా.. ఆ తర్వాత హాయిగా.. జలపాతం కింద నిలబడితే ఎలా వుంటుందో. కుమ్మరించినట్టు నెత్తి మీద నీళ్ళు అవిశ్రాంతంగా పడ్తుంటే..

ఓహ్! వర్షంలో తడుస్తుంటే.. శరీరం నిండా నీళ్ళ చినుకులు. చినుకులు.. చినుకులు.. తెల్లటి ముత్యాల్లాంటి చినుకులు.. నీళ్ళు.. ప్రవహిస్తున్న వెండిలా.. నీళ్ళు.. నీళ్ళు

అరకిలో మీటరు కూడా నడిచి వుండను. నా కళ్ళకు రంగు రంగు వలయాలు కనిపిస్తున్నాయి. కళ్ళముందు నక్షత్రాలు ప్రత్యక్షమైనట్టుంది అంటారే! సరిగ్గా అలాగే వుంది నా పరిస్థితి. సంద్రంలో మునిగిపోతున్నట్టు.. ఊపిరాడడం లేదు.. మంటల్లో చిక్కుకున్న భయం. కళ్ళముందు రంగువలయాలు ఇప్పుడు నల్లటి తెల్లటి తెరలుగా.. పొరలుగా.. మళ్ళీ రంగు రంగు చక్రాల్లా..గిర్రున తిరుగుతూ..గిర్రున.. వేగంగా..

నాకు స్పృహ తప్పుతున్నట్టు తెలుస్తోంది. ఇలానే చచ్చిపోతానేమో! చావు ఇలానే వుంటుందా? ఇలానే వస్తుందా?

వర్షం పడ్తున్నట్టుగా వుంది. నిజంగా వర్షం పడుతోందా? లేక భ్రమా? కాదు.. మొహం మీద చినుకులు.. చల్లటి చినుకులు.. ప్రాణం పరుగెత్తుకుంటూ వచ్చేస్తోంది. ప్రాణం పులకరించుకుంటూ మళ్ళీ వచ్చేస్తోంది. వర్షం మొహం మీద జల్లులా.. నీళ్ళు.. నీళ్ళు.. నీళ్ళు..

కళ్ళు తెరిచాను. మరలా మొహం మీద నీళ్ళు పడ్డాయి..

'తాతా.. తాతా.. ఎవరో పిలుస్తున్నారు..మొదట మంద్రంగా.. దూరం నించి పిలుపు.. తర్వాత దగ్గరగా.. దగ్గరగా..

పూర్తి స్పృహలోకి వచ్చి కళ్ళు తెరిచి



## ఆయనతో పనిచేయడం హేపీ

రాఘవేంద్రరావు దర్శకత్వంలో పని చేయాలని తారలంతా వువ్విళ్ళూరుతుంటారు. అవును. అదో జాక్‌పాట్ కదా మరి! చిన్న, మొన్న తెలుగు ఫీల్డ్‌లోకి వచ్చిన 'పెళ్ళి' ఫేం పృధ్వీ కూడా రాఘవేంద్రరావు సినిమాలో పనిచేయడమంటే ఎంతో ఇష్టమని చెబుతున్నాడు. 'ఆయనతో పని చేయడం ఎంతో లవ్లీగా వుంటుంది. చాలా రిలాక్సింగ్‌గా అనిపిస్తుంది. ఆయనలో ఆ గొప్పదనం వుంది! అని పృధ్వీ అన్నాడు. పెద్ద దర్శకుల చిత్రాలు మాత్రమే చేస్తానని అనుకోవద్దు. చిన్న దర్శకుల చిత్రాలు కూడా చేస్తాను అంటున్నాడీ కొత్త హీరో. ఏదో పెద్ద దర్శకులు పిలిచి వేషాలిస్తాం! రమ్మంటున్నట్టుమాట్లాడుతున్నాడు.. ఎవరి దర్శకత్వంలోనైనా చేస్తామ అని ఒక్కమాట అంటే సరిపోలే! అసలు నాకు ఫలానా దర్శకుల చిత్రాల్లోనే నటించాలన్న నిబంధనలు ఏవీ లేవని ఆ తర్వాత సవరణాత్మకంగా చెప్పుకున్నాడనుకోండి.

చూశాను.

ఎదురుగా పదేళ్ళ కుర్రవాడు. ఆందో ళనగా భ్రమా!ముఖంలోకి చూస్తూ..

వాడి ఒంటి మీద చినిగిన పాతని క్కరు తప్ప మరేం ఆచ్ఛాదనా లేదు. శరీరం బలహీనంగా, సన్నటి పుల్లలా వుంది. గతుకుల తార్రోడ్డులా నల్లగా అసహ్యంగా వున్నాడు. వాడి చేతిలో చిన్న మట్టి కుండ వుది.

"తాతా!తాతా! నీళ్ళు తాగుతావా?" అన్నాడు నా కళ్ళల్లోకి చూస్తూ.

కళ్ళతోనే సైగ చేశాను కావాలన్న ట్టుగా.

నన్ను ఒక చేత్తో లేపి కూర్చోబెట్టడా నికి ప్రయత్నించాడు మొహం మీద చల్లిన నీళ్ళ వల్లననుకుంటాను. నాకూ కొద్దిగా ఓపిక వచ్చింది.

లేచి కూర్చున్నాను. చేతుల నిండా అంటుకుని ఎర్రమట్టి. అలానే కూర్చు న్నాను. వాడు కుండలోంచి నీళ్ళు పోస్తున్నాడు. నేను తాగుతున్నాను. వాడు పోస్తూనే.. నేను తాగు తూనే.. ఆబగా..ఆర్తిగా తాగుతూనే వున్నాను. నీళ్ళు పొట్టనిండా నిండి వాంతి వచ్చేట్టు వుంది. అయినా నేను తాగుతూనే వున్నాను. వాడు పోస్తూనే వున్నాడు. నీళ్ళు దోసిట్లోంచి కారి, ఒళ్ళోపడి, బట్టల్ని తడుపుతూ, నేను కూచుని వున్న నేలని ప్లావితం చేస్తున్నాయి.

"చాలా తాతా!" అన్నాడు వాడు నావైపోసారి, కుండలోకి మరోసారి చూసుకుంటూ.

అప్పుడు మరోసారి స్పృహలోకి వచ్చి "చాలు బాబూ! చాలు!" అన్నాను.

ఆ మట్టి కుండను పరిశీలించి చూశాను. అది చాలా చిన్నది. అయి దారు చెంబులకు మించి నీళ్ళుపట్టవు.

"బాబూ! నీకు నీళ్ళెక్కడ దొరి కాయి? అని అడిగాను వాడివైపు ఆప్యాయంగా చూస్తూ..

"అదో.. అగుపడ్తుందే- అదే మా పల్లె తాతా! నాలుగైదు నాళ్ళకోపాలి బిందెడు నీళ్లు దొరుకుతాయి. ఒక్కో పాలి అవీ దొరకవు. మాకాడ చిన్న టినించీ నీల్లు లేవు. నీల్లబండి రేపో మాపో వత్తుంది. సెల్లికి సేనం బాగో లేదు. దాహం. ఊల్లో ఎవుర్నడిగినా గూసింత నీల్లివ్వలా.. అందుకే పక్కూ రికెల్లా..ఇదే దోవంట రెండు మైళ్ళు ఎలితే వత్తుంది. అక్కడా నీల్లకి చెడ్డ ఇబ్బందిగా వుంది. ఎవుర్ని బతిమాలు కున్నా! చెంబుడు నీల్లివ్వలా.. పెది రెడ్డిగారింట్లో బాయి వుందంటే ఎల్లి అడిగా! ఆ నీల్లూ అడుగంటాయట. బాబ్బాబూ! మా సెల్లి సచ్చిపోతుంది అని కాల్లట్టుకున్నా. కూలి సేత్తా నన్నా. రొక్కం బదులు నీల్లిమ్మన్నా. ఈ కాసిని నీల్లిచ్చాడు. ఉరుక్కుంటూ వత్తుంటే ఇక్కడ నిన్ను సూసి ఆగినా" అన్నాడు.

అంటే ఆ నీళ్ళు వాడి కష్టార్జితం. వాడి బలహీనమైన చిన్న చేతుల్తో పెది రెడ్డి ఇంట్లో పనిచేసి నాలుగు చెంబుల నీళ్ళు సంపాయిస్తే..అవన్నీ నేను తాగే శాను.. చాలా బాధేసింది నాకు.

"మరిప్పుడు ఏం చేస్తావు? నీళ్ళన్నీ నేను తాగేశానే!" అన్నాను పశ్చాత్తాప పడుతూ!


వాడు మరోసారి మట్టికుండలోకి చూసి, మెరిసే కళ్ళతో అన్నాడు, "పర్లేదు తాతా..రెండు మూడు గలా సుల నీల్లు మిగిలాయి. అవి సాలు సెల్లికి, అమ్మకూ. రేపుదయం మరలా ఎల్లి కూలి సేసి నీల్లు సంపాయిత్తాగా. అయినా నువ్విలా పడిపోయి వుంటే నాకు బయమేసింది తాతా! వెంటనే నీ ముకం మీద నీల్లు జల్లి తాపించాను.! వత్తా తాతా" అంటూ వాడు తన పల్లె వైపుకు వేగంగా వెళ్ళిపోతున్నాడు.

ఎక్కడ దాక్కుని వున్నాయో కన్నీళ్ళు ఇంతసేపూ! ఇప్పుడు చివ్వున పెల్లుబికి బయటికి వచ్చాయి.

వెళ్తున్న వాడివైపు వాత్సల్యంగా చూశాను. ఆత్మీయంగా చూశానుకి రేపటి మీద ఎంతటి ఆశ!ఎంతటి నమ్మకం! వాడికి

వాడు నడిచి వెడుతున్న చిన్ని కృష్ణు డిలా వున్నాడు. ప్రేమను పంచేసి వెళ్ళిపోతున్న బాలక్రీస్తులా వున్నాడు మానవత్వాన్ని అమృతంలా నా దోసి ట్లోకి ఒంపేసి కదిలిపోతున్న తథాగతుని విలా వున్నాడు.

వాడు ప్రాణం వున్న దేవుడిలా కన్పించాడు.



# నా జోలికొచ్చారో ఖబడ్దార్



"ఎవ్రీ డాగ్ హేజ్ ఇట్స్ డే!" అన్న ఆంగ్ల సామెతను విశ్వ సుందరి బాగా గుర్తుపెట్టు కున్నట్టుంది. మనీషా కోయిరాలా ఇటీవల తనను ఉద్దేశించి పరోక్షంగా చేసిన విమర్శలకు సుస్మిత ప్రతీకా రంతో రగిలిపోతోంది. చూడండి! నా మనసు గాయపడేటట్టు ప్రవ ర్తించే వారి మనసును నేనూ గాయ పరుస్తాను! నాకు ద్రోహం చేసేవా రంటే నేను ఉపేక్షించను. కొంతవ రకు సహనం పాటిస్తాను కాని దానికీ ఒక హద్దు వుంటుంది. కాని నన్ను కావాలని అదేపనిగా అవమానిస్తూ పోతే నేను 'కుక్క కాటుకి చెప్పదెబ్బ' అన్న రీతిలో సమాధానమివ్వగలను! జాగ్రత్త! అంటూ మనీషాను హెచ్చ రించింది. 'నీవు కొందరి ఎదుట నన్ను తూలనాడితే నేను పదేళ్ళ యినా ఆ అవమానాన్ని మరచిపోను గాక మరచిపోను. అదే మనుషుల ముందు నిన్ను మళ్ళీ అవే మాట లతో కొట్టి ప్రతీకారం తీర్చుకుంటా! అని హుంకరిస్తోంది. అసలు ఇండస్ట్రీలో ఎవరి పనులు వారు చేసుకుంటూ పోతే ఈ గొడవలుం డవు. ఎటొచ్చీ ఒకరి విషయాల్లో మరొకరు జోక్యం చేసుకుంటేనే ఈ గొడవలన్నీ వచ్చేది! అంటోంది సుస్మిత. వీలున్నప్పుడల్లా శాంతాక్రజ్ లోని అనాథ శిశు శరణాలయంలోకి వెళ్ళి పసి పిల్లలను లాలిస్తుంది. ఓదార్చుతుంది. బొమ్మలు కొని పెట్టి ఆడిస్తుంది. అసలు నేను వీరికోసం లక్షా 75 వేల డాలర్ల నిధిని కేవలం నా పేరు- ప్రతిష్ఠల సాయంతో సేకరించి ఇచ్చాను. నేను చేయగలిగినంత చేస్తాను. ఇంకెంతో చేయాలని వుంది. నేనేమీ వూర్కే వేదికలెక్కి వాగ్దానాలు చేయడం లేదే! అని ఘాటుగా సమాధానం చెప్పింది సుస్మిత.

